తెలుగు సారస్వత సాంస్కృతిక సంఘము
Telugu Literary And Cultural Association

# సుమతి నీతి

*Samudraala Vijayalakshmi*

కం || అధరము కదలిం కదలక
మధురములగు భాషలుడిగి మౌనావ్రతండై
అధికార రోగపూరిత
బదిరాంతక శవముంజూడంబాపము సుమతీ

పెదవులు కదలి కదలకుండ, ఒకటి రెండు తియ్యని మాటలు చెప్పి వూరకవుండే, అధికారమనే రోగముతో గుడ్డివాడైన ఆఫీసరు శవాన్ని చూచుటకూడా పాపము అని సుమతి నీతి! హిందు ధర్మసంప్రదాయప్రకారము "పేటికమీద శవాన్ని, పీటలమీద పెండ్లిని" చూస్తే పుణ్యమంటారు. అది విరోధి శవమైకావచ్చు. పగవాని పెండ్లి కావచ్చు! కాని అధికార రోగముతో చచ్చిన ఆఫీసరు శవాన్ని చూచినా పాపమంటారు సుమతి!

పీ పద్యములో వృత్త్యను, ప్రాసము యిమిడి "ద" పలుమార్లు వల్లించుటచే పామరులకు సులభముగా అర్థము కాదు. పై పద్య భావమునే మరొక తెలుగుకవి, ఆధునిక పద్ధతిలో అందరికీ అర్థమయ్యే రీతిని యిలా వ్రాశారు.

కం || ఆఫిసు కుక్కపిల్లల
కాఫి టీ పాలుపోసి కాపారంగా
సోఫాలో చతికిలబడి
ఛీ ఫూల్ అని మొరగంగ చొచ్చె చెకుముకి రవ్వా.

Post your comments on this article